పెట్టుబడులకు గమ్యస్థానం.. ప్రపంచానికి ఆదర్శం

ఇజ్రాయెల్ - హమాస్ మధ్య శాంతి ఒప్పందం

- 15 నెలలుగా ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న పోరాటంలో శిథిలాల దిబ్బగా మారిన గాజాలో ప్రాణ నష్టం, ఆస్తినష్టం తగ్గించడం, లక్షలాది మంది జీవితాలను సాధారణ స్థితికి తీసుకురావడమే లక్ష్యంగా ఎట్టకేలకు ఇరుపక్షాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. 2025, జనవరి 19 నుంచి అమల్లోకి వచ్చింది.
- ఈ కాల్పుల విరమణ ఒప్పందానికి అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తిత్వం వహించాయి.

- తొలుత 6 వారాల పాటు ఈ ఒప్పందం అమల్లో ఉండనుంది. ఇందులో భాగంగా ఇజ్రాయెల్ బలగాలు గాజాను క్రమంగా వీడతాయి.
- 2023, అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడిలో 1200 మందికి పైగా ఇజ్రాయెల్ పౌరులు చనిపోగా, 250 మందిని హమాస్ మిలిటెంట్లు బందీలుగా చేసుకున్నారు. దీంతో హమాస్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడింది.
- హమాస్ అగ్రనేత ఇస్మాయెల్ హనియా, అక్టోబర్ 7 నాటి ఘటనకు సూత్రధారి యహ్యా సిన్వార్‌తో పాటు కీలక నేతలను హతమార్చింది. గాజాపై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో 46,000 మందికిపైగానే పాలస్థీనీయులు మృతి చెందారు.
- ఈ యుద్ధంలో ధ్వంసమైన గాజా తిరిగి కోలుకోవడానికి 350 సంవత్సరాలు పట్టవచ్చని అంచనా వేయడంతో పాటు, 18.5 బిలియన్ల అమెరికా డాలర్ల నిధులు కనీసంగా అవసరమవుతాయని ఐక్యరాజ్యసమితి తెలిపింది.

శ్రీహరికోటలో లాంచ్ ప్యాడ్ ఏర్పాటు

- భారత స్పేస్ రీసెర్చ్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లో రూ. 3,985 కోట్లతో మూడో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
- ప్రస్తుతం శ్రీహరికోటలో రెండు లాంచ్ ప్యాడ్లు అందుబాటులో ఉన్నాయి. వీటికి బ్యాకప్‌గా 3వ లాంచ్ ప్యాడ్‌ని ఉపయోగించనున్నారు. న్యూ/ నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికల్(NGLV) ప్రోగ్రాం సహా ఇస్రో భవిష్యత్తు మిషన్స్‌కు మూడో ప్యాడ్ సహాయపడనుంది.
- 2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రం (బీఏఎస్)ను నెలకొల్పడం, 2040 నాటికి చంద్రుడిపైకి మానవ సహిత యాత్ర చేపట్టాలనే లక్ష్యాలు ప్రస్తుతం ఇస్రో ముందున్నాయి. అందుకే అంతరిక్ష నౌకల లాంచ్‌కి అన్ని విధాలుగా సరిపోయే విధంగా మూడో లాంచ్ ప్యాడ్‌ను నాలుగేళ్ల వ్యవధిలో నిర్మించనున్నారు.

ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో భారత్ ప్రాధాన్యం

- 30,000 టన్నుల వ్యోమనౌకలను తక్కువ భూ కక్ష్యలో ఉంచగల సామర్థ్యం ఇస్రోకి ఉంది.
- ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ 91 మీటర్ల ఎత్తులో నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికల్ (NGLV)ని కూడా అభివృద్ధి చేస్తుంది.
- లాంచ్‌ప్యాడ్ NGLVకి మాత్రమే కాకుండా సెమీక్రయోజెనిక్ దశలో ఉన్న LVM3 వాహనాలకు కూడా మద్దతు ఇవ్వడానికి అనుకూలమైన కాన్ఫిగరేషన్‌ను కలిగి ఉండేలా రూపొందిస్తున్నారు. ఇది 70 టన్నుల పేలోడ్‌ను తక్కువ భూమి కక్ష్యకు తరలించే సామర్థ్యాలతో NGLV స్కేల్డ్ అప్ కాన్ఫిగరేషన్స్‌కు తీసుకెళ్లేలా రూపొందిస్తారు.

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం

- అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్‌తో అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ క్యాపిటల్ హిల్స్‌లోని రోటుండా హాలులో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం చేయడం ఇది రెండోసారి.
- 40 ఏళ్ల తర్వాత క్యాపిటల్ హిల్స్‌లోని రోటుండా హాలులో ప్రమాణ స్వీకారం చేయడం మొదటిసారి. ఇంతకు ముందు 1985లో రొనాల్డ్ రీగన్ కూడా క్యాపిటల్ హిల్స్‌లోని రోటుండా హాలులో అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.

నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ 6.8% వృద్ధిని నమోదు చేయొచ్చని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 7.7 శాతంగా నమోదు కావచ్చని, దీంతో 2026 నాటికి జపాన్‌ను అధిగమించి, ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వెల్లడించింది.
- ప్రజల చేతుల్లో మిగులు మొత్తాన్ని పెంచేందుకు వీలుగా, ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలకు పెంచాల్సిన అవసరం ఉందని దీనివల్ల వినియోగం కోసం ఖర్చు చేయడం పెరుగుతుందని తెలిపింది. రూ.40లక్షలకు మించి వార్షికాదాయం ఉన్నవారికే 30% పన్ను రేటు వర్తింపజేయాలని కోరింది.
- వచ్చే నెలలో ఆర్‌బీఐ పరపతి విధాన సమీక్షలో కీలక రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశాలు కనిపిస్తున్నాయని, వినియోగ ద్రవ్యోల్బణం (సీపీఐ) గణనీయంగా తగ్గుతుందని సంస్థ అంచనా వేసింది.
- ప్రపంచ అస్థిరత, సవాళ్ల నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా కొనసాగుతూ ఒక మార్గదర్శిగా నిలుస్తుందని సంస్థ పేర్కొంది. పెట్టుబడులకు గమ్యస్థానంగా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుందని నివేదిక వెల్లడించింది.
- రాబోయే సంవత్సరాల్లో దేశం వృద్ధి పథంలో సాగేందుకు మూలధన వ్యయాల పెంపు, సులభతర వ్యాపార నిర్వహణ, వ్యాపార నిర్వహణ ఖర్చులు తగ్గడం, కార్మికులతో తయారీకి ప్రాధాన్యం, ప్రపంచ మార్కెట్‌పై దృష్టి సారించడం వంటివి ఎంతో కీలకమని నివేదిక తెలిపింది.

కరెంట్ అఫైర్స్

వచ్చే రెండేళ్లలో భారత వృద్ధి రేటు 6.7%

- వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాలు (2025-26, 2026-27) భారత వృద్ధి రేటు 6.7 శాతంగా కొనసాగొచ్చని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది.
- 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.2 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. ఆ తర్వాతి ఏడాదీ అదే స్థాయిని కొనసాగించొచ్చని అంచనా వేస్తోంది.

ప్రపంచ బ్యాంకు అంచనాలు

- భారత్‌లో సేవల రంగం స్థిరంగా వృద్ధి చెందొచ్చు. తయారీ కార్యకలాపాలు మరింత బలోపేతం కావొచ్చు. వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఇందుకు దోహదం చేయొచ్చు.
- ప్రభుత్వ పెట్టుబడులు మోస్తరుగా ఉన్నా, ప్రైవేటు పెట్టుబడులు రాణిస్తుండటంతో పెట్టుబడుల్లో వృద్ధి స్థిరంగా కనిపించొచ్చు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో భారత వృద్ధి రేటు 6.5 శాతానికి పరిమితం కావొచ్చు. పెట్టుబడుల్లో మందగమనం, బలహీన తయారీ ఇందుకు కారణమని పేర్కొంది. అయితే ప్రైవేటు వినియోగంలో వృద్ధి బలంగా ఉండడం కలిసొచ్చే అంశమని పేర్కొంది.
- వ్యవసాయ రంగం రికవరీ చెందడంతో, గ్రామీణ ఆదాయాలు మెరుగుపడి, వినియోగం పెరిగిందని విశ్లేషించింది.
- భారత్‌ను మినహాయిస్తే దక్షిణాసియా ప్రాంత వృద్ధి 2024లో 3.9 శాతంగా ఉండొచ్చు. బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం వల్ల పెట్టుబడిదార్ల విశ్వాసం దెబ్బతింది. పాకిస్థాన్, శ్రీలంక పుంజుకోవడం సానుకూలాంశం.
- భారత్‌ను పరిగణనలోకి తీసుకోకుంటే దక్షిణాసియా వృద్ధి 2025లో 4%, 2026లో 4.3 శాతంగా నమోదు అవుతుందని అంచనా. చైనా ఆర్థిక వ్యవస్థ 2024లో 5% వృద్ధి రేటును నమోదు చేసింది. అంతక్రితం ఏడాది వృద్ధి 5.2%తో పోలిస్తే తక్కువే, అయినా ప్రభుత్వ అంచనాలకు తగ్గట్లుగా వెలువడింది.
- గ్లోబల్ ఎకానమీ 2025 - 26 రెండింటిలోనూ 2.7 శాతం వృద్ధి చెందుతుందని అంచనా వేసింది.
- ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు క్రమంగా తగ్గుతాయని.. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల వృద్ధి కూడా రాబోయే రెండేళ్లలో దాదాపు 4 శాతం వద్ద స్థిరంగా ఉంటుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

రైట్స్ లిమిటెడ్‌లో...

రైట్స్ లిమిటెడ్‌లో కింది ప్రొఫెషనల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 8
- పోస్టులు: కన్సల్టెంట్, ప్రాజెక్ట్ అసోసియేట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 13
- వెబ్‌సైట్: www.rites.com

హెచ్ఎల్ఎల్‌లో...

హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్ లిమిటెడ్‌లో శాశ్వత, ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- పోస్టులు: అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్, డీజీఎం, మేనేజర్, ప్రాజెక్ట్ ఇంజినీర్, నోడల్ ఆఫీసర్, డివిజనల్ మేనేజర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 12
- వెబ్‌సైట్: www.lifecarehll.com

హైదరాబాద్ నైపర్‌లో...

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్)లో నాన్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 15
- పోస్టులు: రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, సిస్టమ్ ఇంజినీర్, మెడికల్ ఆఫీసర్, స్టోర్ కీపర్, అకౌంటెంట్ తదితరాలు
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 23
- వెబ్‌సైట్: www.niperhyd.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఫిన్‌టెక్ ఫండింగ్‌లో భారత్‌కు స్థానం

- ట్రాక్షన్ (Tracxn) అనే మార్కెట్ ఇంటెలిజెన్స్ సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం, ఫిన్‌టెక్ రంగంలో వచ్చిన నిధుల విషయంలో అంతర్జాతీయంగా భారత్ కు మూడో ర్యాంకు దక్కింది. 2023తో పోలిస్తే 2024లో 33 శాతంనిధులు తగ్గినా సరే ఈసారి 3వ స్థానం దక్కించుకుంది. అంతర్జాతీయంగా భౌగోళికరాజకీయ అనిశ్చితులుండటంతో మొత్తం మీద గిరాకీ తగ్గడంతో ఈ రంగానికీ నిధుల రాక క్షీణించిందని ఈ నివేదిక పేర్కొంది.

నివేదికలోని ఇతర ముఖ్యాంశాలు

- 2024లో ఫిన్‌టెక్ రంగం 1.9 బిలియన్ డాలర్లు సమీకరించింది. 2023లో వచ్చిన 28 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఇవి 33 శాతం తక్కువ. అయినప్పటికీ.. నిధుల సమీకరణ విషయంలో ఈ రంగం అమెరికా, బ్రిటన్ తర్వాతి స్థానంలో నిలిచింది.
- 2022లో భారత ఫిన్‌టెక్ రంగం 5.6 బి. డాలర్లను సమీకరించింది.
- 2024 మూడో త్రైమాసికంలో 805 మిలియన్ డాలర్లను సమీకరించింది. 2023 ఇదే త్రైమాసికంతో పోలిస్తే ఇది 61 శాతం ఎక్కువ.
- గతేడాదిలో వచ్చిన మొత్తం నిధుల్లో ద్వితీయార్థంలోనే 59% కనిపించాయి. ఆగస్టులో అత్యధికంగా 434 మి.డాలర్ల సమీకరణ జరిగింది.
- 2024లో ఈ రంగంలో రెండు కొత్త యూనికార్న్‌లు ఏర్పడ్డాయి. ఎనిమిది ఐపీవోలు వచ్చాయి. కిందటేడాదిలో 26 కొనుగోళ్లు జరిగాయి. అందులో ఫ్యూర్ సాఫ్ట్‌వేర్‌ను హ్యాపీయెస్ట్ మైండ్స్ 94.5 మి. డాలర్లతో కొనుగోలు చేయగా.. ఈటీ మనీ (ET Money)ని 44 మి. డాలర్లతో 360 వన్ ఫిన్‌టెక్ (One fintech) కొనుగోలు చేసింది. అంతక్రితం ఏడాది 31 కొనుగోళ్లు జరిగాయి.

భారత్- అమెరికా ఒప్పందం

- ప్రస్తుత కాలంలో అత్యంత సంక్లిష్టంగా మారిన అంతర్జాతీయ సైబర్ నేరాల దర్యాప్తునకు సంబంధించి మరింత సులభతరం చేయడానికి భారత్-అమెరికాల మధ్య పరస్పర అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరింది.
- ఈ ఎంవోయూపై అమెరికాలో భారత రాయబారి వినయ్ క్వాత్రా, యూఎస్ హోం ల్యాండ్ సెక్యూరిటీ ఇన్వెస్టిగేషన్స్ తాత్కాలిక డిప్యూటీ సెక్రటరీ క్రిస్టీ కనెగలో సంతకాలు చేశారు.
- భారత్, అమెరికా కొన్నేళ్లుగా భద్రతకు సంబంధించి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా ఉగ్రవాదం, హింసాత్మక తీవ్రవాదం, టెర్రర్ ఫైనాన్సింగ్, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వ్యవస్థీకృత నేరాలు, మానవ అక్రమ రవాణా, అక్రమ వలసలు, మనీ లాండరింగ్ వంటి నేరాలతో సతమతం అవుతున్నాయి. ఈ ఎంవోయూతో సైబర్ నేరాల దర్యాప్తుతో పాటు వీటన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, పరస్పరం సహకరించుకోవడానికి ఉపయోగపడుతుంది.
- ఈ ఒప్పందంలో భాగంగా హోం మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐసీసీసీ), అమెరికాలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీతో పాటు ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్, హోంల్యాండ్ సెక్యూరిటీ ఇన్వెస్టిగేషన్స్ సైబర్ క్రైం సెంటర్‌లు పరస్పరం సహకరించుకోనున్నాయి.
- సైబర్ నేరాలను మరింత సమర్థవంతంగా దర్యాప్తు చేసేందుకు ఈ అవగాహనా ఒప్పందం ఉపయోగపడనుంది.
- సైబర్ థ్రెట్ ఇంటెలిజెన్స్, క్రిమినల్ ఇన్వెస్టిగేషన్‌లో డిజిటల్ ఫోరెన్సిక్‌ను గతంలో కంటే మరింత ఎక్కువగా వాడుకోవడానికి, శిక్షణ ఇవ్వడానికి ఈ ఒప్పందం ఉపయోగపడుతుంది.

తెలంగాణ గోర్కీగా ప్రసిద్ధి చెందినది ఎవరు?

ఫిబ్రవరి 2 తరువాయి..

111. జతపర్చండి?
1. విటమిన్ ఎ — ఎ. థయమిన్
2. విటమిన్ బి1 — బి. రెటినాల్
3. విటమిన్ బి2 — సి. పైరిడాక్సిన్
4. విటమిన్ బి6 — డి. రైబోఫ్లోవిన్

1) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
2) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
4) 1-ఎ, 2-డి, 3-బి, 4-సి

112. బీపీని నియంత్రించే అంతస్రావిక గ్రంథి?
1) థైరాయిడ్ 2) పిట్యూటరీ
3) అడ్రినల్ 4) పారాథైరాయిడ్

113. జతపర్చండి?
ఎ. మైటోకాండ్రియా — 1. కణ మేధస్సు
బి. రైబోజోమ్స్ — 2. కిచెన్ హౌస్
సి. హరిత రేణువు — 3. పవర్ హౌస్
డి. కేంద్రకం — 4. ప్రొటీన్ ఫ్యాక్టరీ

1) ఎ-3, బి-4, సి-1, డి-2
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-3, బి-1, సి-2, డి-4
4) ఎ-3, బి-4, సి-2, డి-1

114. జీవ సామ్రాజ్యంలో పొడవైన, పెద్ద కణాలు వరుసగా?
1) శుక్రకణం, సైకస్ అండం
2) నాడీకణం, సైకస్ అండం
3) ఆస్ట్రిచ్ అండం, శుక్రకణం
4) నాడీ కణం, ఆస్ట్రిచ్ అండం

115. కణాలు గ్లూకోజ్ శోషించక కొవ్వులను, ప్రొటీన్లను ఉపయోగించాయి. కొవ్వుల సంపూర్ణ ఆక్సీకరణ జరిగాక ఏ విషపదార్థాలు ఏర్పడతాయి?
1) సంశ్లేషిత వ్యర్థాలు
2) కీటోన్ దేహాలు
3) జీవక్రియా వ్యర్థాలు
4) ఆల్కహాలిక్ పదార్థాలు

116. జతపర్చండి?
ఎ. వాట్సన్, క్రిక్ — 1. డీఎన్ఏ నిర్మాణం (1953)
బి. రాబర్ట్ హుక్ — 2. కణం (సెల్) (1665)
సి. పాట్రిక్ స్టెప్టో — 3. టెస్ట్ ట్యూబ్ బేబీ (1978)
డి. ఇయాన్ విల్మట్ — 4. క్లోనింగ్ (డాలీ గొర్రెపిల్ల) (1996)

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-1, సి-2, డి-3
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-3, బి-4, సి-1, డి-2

117. కలుషిత నీరు, ఆహారం ద్వారా సంక్రమించేవి?
1) డయేరియా (అతిసారం)
2) పోలియో, హెపటైటిస్
3) టైఫాయిడ్, అమీబియాసిస్
4) ప్లేగు

118. తెలంగాణ ప్రభుత్వం 2014, జూలైలో తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది?
1) దియామీర్జా 2) సానియామీర్జా
3) సైనా జైస్వాల్ 4) ఎవరూకాదు

119. అవుల గర్భావధి కాలం?
1) 150 రోజులు 2) 280 రోజులు
3) 300 రోజులు 4) 365 రోజులు

120. కంచర గాడిద వేటి సంకరణం?
1) మగ గుర్రం, గాడిద
2) ఆడ గుర్రం, ఆడ గాడిద
3) మగ గుర్రం, ఆడ జీబ్రా
4) ఆడ గుర్రం, మగ జీబ్రా

121. కింది వాటిని జతపర్చండి?
ఎ. డెసిబుల్ — 1. పీడనం
బి. అశ్వసామర్థ్యం — 2. ధ్వని తీవ్రత
సి. నాటికల్ మైల్ — 3. దూరం
డి. బార్ — 4. సామర్థ్యం

1) ఎ-2, బి-4, సి-3, డి-1
2) ఎ-1, బి-4, సి-3, డి-2
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-2, బి-3, సి-1, డి-4

122. బస్సు హఠాత్తుగా కదిలితే ప్రయాణికులు ముందుకు వాలిపోతారు ఎందుకు?
1) శక్తినిత్యత్వ నియమం వల్ల
2) న్యూటన్ మొదటి నియమం వల్ల
3) న్యూటన్ మూడో నియమం వల్ల
4) ద్రవ్యవేగ నిత్యత్వ నియమం వల్ల

123. గాలిలో తేమ అధికంగా ఉండే ప్రాంతాల్లో ఉండేవారు ఇబ్బందికి లోనుకావడానికి కారణం?
1) చెమట అధికంగా రావడం
2) చెమట రాకుండా ఉండటం
3) చెమట ఆవిరిగా మారకుండా ఉండటం
4) ఏదీకాదు

124. విద్యుత్ బల్బ్ ఫిలమెంట్‌ను దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) టంగ్‌స్టన్
3) ఇనుము 4) సీసం

125. ఏసీ విద్యుత్‌ను డీసీ విద్యుత్‌గా మార్చేది?
1) డైనమో 2) ట్రాన్స్‌ఫార్మర్
3) రెక్టిఫయర్ 4) మోటార్

126. మితకారి ఉపయోగం?
1) న్యూట్రాన్లను శోషించుకోవడం
2) న్యూట్రాన్లను ఉత్పత్తి చేయడం
3) న్యూట్రాన్ల వేగాన్ని తగ్గించడం
4) న్యూట్రాన్ల వేగాన్ని పెంచడం

127. రాత్రి సమయంలో ఉపయోగించే పరికరాల్లో వాడేవి?
1) రేడియో తరంగాలు
2) సూక్ష్మ తరంగాలు
3) పరారుణ కిరణాలు
4) ఏదీకాదు

128. ఒక రోజులోని గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలను కనుగొనడానికి ఉపయోగించే ఉష్ణమాపకం ఏది?
1) క్లినికల్ థర్మామీటర్
2) సిక్స్ గరిష్ఠ, కనిష్ఠ థర్మామీటర్
3) ఆల్కహాల్ థర్మామీటర్
4) హైడ్రోజన్ థర్మామీటర్

129. అటామిక్ రియాక్టర్‌లో మితకారి ఉపయోగం?
1) న్యూట్రాన్ల వేగం పెంచడానికి
2) న్యూట్రాన్ల వేగం తగ్గించడానికి
3) శక్తిని విడుదల చేయడానికి
4) శక్తిని గ్రహించడానికి

130. కాపర్ సల్ఫేట్ జల ద్రావణానికి గల ఆమ్ల స్వభావానికి కారణం ఈ లవణం కింది ప్రక్రియకు గురవుతుంది?
1) డయాలసిస్ 2) ఎలక్ట్రాలసిస్
2) హైడ్రాలసిస్ 4) ఫోటాలసిస్

131. జతపర్చండి?
ఎ. ఫార్మిక్ ఆమ్లం — 1. నిమ్మ
బి. సిట్రిక్ ఆమ్లం — 2. చింతపండు
సి. టార్టారిక్ ఆమ్లం — 3. చీమలు

1) ఎ-3, బి-2, సి-1
2) ఎ-3, బి-1, సి-2
3) ఎ-2, బి-3, సి-1
4) ఎ-2, బి-3, సి-1

గ్రూప్స్, గ్రూప్-డి ప్రత్యేకం

జనరల్ స్టడీస్

132. వంట చేసేటపుడు పాత్ర కింది భాగం వెలుపల నల్లబడితే దాని అర్థం?
1) ఇంధనం తడిగా ఉందని
2) ఇంధనం పూర్తిగా కాలినదని
3) ఇంధనం అసంపూర్తిగా కాలినదని
4) ఆహారం పూర్తిగా ఉడికిందని

133. 1998, జూలైలో దళిత బహుజనుల నాయకత్వంలో ఏర్పడిన పోరాట వేదిక ఏది?
1) తెలంగాణ ప్రగతి వేదిక
2) తెలంగాణ విద్యావంతుల వేదిక
3) తెలంగాణ జనసభ
4) తెలంగాణ మహాసభ

134. తెలంగాణ గోర్కీగా ప్రసిద్ధి చెందినది ఎవరు?
1) త్రిపురనేని రామస్వామి
2) వట్టికోట ఆళ్వారు స్వామి
3) కాళోజీ నారాయణ రావు
4) దాశరథి రంగాచార్యులు

135. జతపర్చండి?
1. టీఎస్ ఆవిర్భావం — ఎ. 2001, మే 17
2. కరీంనగర్ సింహగర్జన — బి. 2001, ఏప్రిల్ 27
3. ఖమ్మం ప్రజాగర్జన — సి. 2002, మార్చి 27
4. వికారాబాద్ శంఖారావం — డి. 2001, నవంబర్ 17

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

136. సంస్థలు, సంబంధిత వ్యక్తులను జతపర్చండి?
1. తెలంగాణ సంఘర్షణ సమితి — ఎ. వేనేపల్లి
2. పీపుల్స్ తెలంగాణ ఫౌండేషన్ — బి. కే శ్రీనివాసరాజు
3. తెలంగాణ సెటిలర్స్ ఫ్రంట్ — సి. ప్రొఫెసర్ సింహాద్రి
4. తెలంగాణ మట్టి మనుషులు — డి. తేజావత్ బెల్లయ్య నాయక్

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

137. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలిని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు?
1) 2014, డిసెంబర్ 18 2) 2015, డిసెంబర్ 18
3) 2016, డిసెంబర్ 18 4) 2014, జనవరి 26

138. కింది వాటిని జతపర్చండి?
1. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీత రచయిత — ఎ. ఏలె లక్ష్మణ్
2. తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్న రూపకర్త — బి. అందెశ్రీ
3. మా భూమి సినిమా దర్శకుడు — సి. ఇ. మధుసూదనాచారి
4. తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ — డి. గౌతమ్ ఘోష్

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

139. శ్రీకృష్ణ కమిటీ నివేదికలోని 9వ అధ్యాయాన్ని బహిర్గతం చేయమని ఆదేశించిన న్యాయమూర్తి ఎవరు?
1) జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి 2) జస్టిస్ జే చలమేశ్వర్
3) జస్టిస్ రమణ 4) జస్టిస్ చంద్రకుమార్

సమాధానాలు
111-3, 112-3, 113-4, 114-4, 115-2, 116-1, 117-4, 118-2, 119-2, 120-2, 121-1, 122-2, 123-3, 124-2, 125-3, 126-3, 127-3, 128-2, 129-2, 130-2, 131-2, 132-3, 133-3, 134-2, 135-4, 136-2, 137-1, 138-4, 139-1

ఆంజనేయులు
ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్

నానో టెక్నాలజీ అనువర్తనాలు

- టైటానియం డయాక్సైడ్ నానో రేణువులను సన్‌స్క్రీన్ లోషన్స్ తయారీలో వినియోగిస్తారు. ఈ రేణువులు తమపై పడిన అతినీలలోహిత కిరణాలు శోషించుకోగలవు లేదా మరింత సమర్థవంతంగా వెనక్కితిప్పి పంపగలవు.
- టైటానియం డయాక్సైడ్ నానో రేణువులను గాజు పరిశ్రమల్లో ఉపయోగిస్తున్నారు.
- ఫలితంగా స్వతంత్రంగా వాటికవే శుభ్రపరుచుకొనే గాజు కిటికీలు రూపొందాయి.
- ఇవి తమపై పడిన దుమ్మును శుభ్రం చేసుకోగలవు. నీటి తడిని తుడుచుకోగలవు (హైడ్రోఫిలిక్ ధర్మం).
- అల్యూమినియం సిలికేట్ నానో రేణువులు గీతలు పడని పాలిమర్లను రూపొందించడంలో సమర్థవంతమైనవి.
- వీటిని కారు అద్దాల నుంచి కళ్లద్దాల్లో ఉపయోగించే కటకాల తయారీలో వినియోగిస్తున్నారు.
- వస్త్ర పరిశ్రమల్లో దారాలకు జింక్ ఆక్సైడ్ రేణువులతో పూత పూయడం వల్ల వాటితో తయారైన వస్త్రాలు అతినీలలోహిత కిరణాల నుంచి మరింత రక్షణను ఇవ్వగలవు.
- వెండి నానో రేణువులతో యాంటీ బ్యాక్టీరియల్ పట్టీలను రూపొందిస్తున్నారు.
- ఇవి బ్యాక్టీరియాల కణజాల శ్వాసక్రియ సమర్థంగా అడ్డుకొని వాటిని నాశనం చేస్తాయి.
- నానో మెడిసిన్ పలు రోగనిర్ధారణ పరీక్షల్లో, గాయాలను నయం చేయడంలో, రోగాల నుంచి కాపాడటంలో నొప్పి నివారణల్లో ఉపయోగిస్తున్నారు.
- శరీరంలో ఇన్ఫెక్షన్ సోకిన ప్రాంతంలోకి రక్త ప్రసరణ వ్యవస్థల వంటి సహజ రవాణా మార్గాల్లో పంపినప్పుడు ఇన్ఫెక్షన్‌కు గురైన కణాలు ఈ మెడిసిన్‌ను శోషించుకొని తమను తాము నయం చేసుకోగలవు.
- Nano Pharmacology ద్వారా నానో డ్రగ్స్ తయారీ సాధ్యమైంది. వీటి ద్వారా దాదాపు ఎటువంటి దుష్పరిణామాలు లేకుండానే రోగాలను నయం చేయవచ్చు. ఉదా: Nano Drug, Nano Coat, Nanoxel.
- సూక్ష్మ సాంకేతిక ఫలాల్లో మరో ఆవిష్కరణ క్వాంటం డాట్స్‌ను అభివృద్ధి చేశారు.
- క్వాంటం డాట్స్ క్యాన్సర్ వ్యాధిని గుర్తించడంలో, నయం చేయడంలో అద్భుతంగా పనిచేస్తాయి.

మీకు తెలుసా?